# ఉద్యాన పంటలపై మక్కువ చూపాలి




- రైతులు ఉద్యాన పంటలపై మక్కువ చూపాలి
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు

**గుమ్మడిదల, జూన్ 11 (సిరి న్యూస్) :** రైతులు ఈ సీజన్లో ఉద్యాన పంటలపై మక్కువ చూపాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు కోరారు. బుధవారం గుమ్మడిదల పురపాలక సంఘం లోని రైతు వేదిక వద్ద ధ్యాన వన శాఖ ఆధ్వర్యంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో ధ్యాన వన పంటలపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పామాయిల్ తోటల పెంపకంపై దృష్టి సారించాలని తెలిపారు. అలీఫామ్ పండించే రైతులకు సబ్సిడీ పైన మొక్కలను, డ్రిప్, నాలుగువేల రూపాయల వరకు ఎరువులు, మందులు సబ్సిడీ పైన అందించడం జరుగుతుందని తెలిపారు. కూరగాయల విత్తనాలు కావలసిన రైతులు ఉద్యానవన శాఖ అధికారి వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులకు సబ్సిడీ పైన పవర్ పిల్లర్స్, మినీ ట్రాక్టర్స్, స్ప్రేర్స్ వంటి వాటిని ప్రభుత్వం కేటాయించబడిన సబ్సిడీ నిబంధనలకు అనుగుణంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ కట్టుకున్న రైతులకు సబ్సిడీ ని అందజేస్తామని తెలిపారు. అధిక ఆదాయాన్నిచ్చే పండ్లు, కూరగాయలు మరియు ఇతర ఉద్యాన పంటల సాగు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందన్నారు.కూరగాయల సాగు పద్ధతి లో తీసుకోవలసిన చర్యలు, చీడ పీడలు, తెగుళ్లు గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులందరికీ తెలియజేయడం జరిగింది. ఉద్యాన శాఖ సబ్సిడీల గురించి రైతులకి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సైంటిస్ట్ డాక్టర్ చంద్రమౌళి, బి సురేష్, అగ్రోనోమిస్ట్ కోరమాండల్ పి ప్రసాద్, ఆత్మ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, ఛైర్మెన్ సదానంద రెడ్డి, పటాన్ చెరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జి.అనూష రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, గుమ్మడిదల మండల రైతులు పాల్గొన్నారు.

రైతుల కన్నీళ్ళు తుడిచిన

# కేసీఆర్‌పై కుట్రలా?

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 11 (సిరి న్యూస్) :** కాళేశ్వరంతో రైతుల కన్నీళ్ళు తుడిచిన కేసీఆర్ పై కుట్రల అంటు సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు సందర్భంగా హైదరాబాద్ బి ఆర్ కే భవన్ వద్ద కేసీఆర్ కి మద్దతుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన ప్రజా కోర్టులో శిక్ష తప్పదు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర ప్రయత్నాలు మానుకొని పాలన పై దృష్టి పెట్టాలని చురకలు అంటించారు.కాలేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములకు జీవం పోసిన కేసిఆర్ ని అన్నారు. ఎమ్మెల్యే వెంట పెద్ద ఎత్తున సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.

# ట్రా 'ఫికర్'!

- వాహనదారులకు ఇక్కట్లు
- ఆర్సీపురం నుంచి ఇస్నాపూర్ వరకు ఫుల్ ట్రాఫిక్
- ఉదయం, సాయంత్రం వాహనదారులకు నరకమే..
- యూటర్న్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్
- గంటల తరబడి నిలిచిపోతున్న వాహనాలు







**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 11 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా ఆర్.సి పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బీరంగూడ కమాన్ దగ్గర ప్రధాన రహదారిపై ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జాం అవ్వడం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని రోజుల్లో పాఠశాలలు కళాశాలలు ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా ఉదయం వేళ కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగస్తులు, పారిశ్రామిక వాడలో వివిధ కంపెనీలలో పని చేయుటకు పెద్ద ఎత్తున కార్మికులు సమయానికి ఉద్యోగాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ట్రాఫిక్ దిగ్బంధంలో చిక్కుకొని సరైన సమయానికి వారి వారి గమ్యస్థానాలకు చేరుకోలేక అష్ట కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా యు టర్న్ల దగ్గర తీవ్రమైన ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ఆర్ సి పురం నుండి పటాన్చెరు వరకు 9 ప్రధాన రద్దీ కలిగిన యూటర్న్లు ఉన్నాయి. వాటి వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంత ట్రాఫిక్ జాం అవుతున్న కూడా ట్రాఫిక్ పోలీసులు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా యూటర్న్ల దగ్గర ట్రాఫిక్ పోలీసులు ఉండి ట్రాఫిక్ జాం కాకుండ చూడాలి అని విద్యార్థులు, వాహనదారులు, ఉద్యోగస్తులు ట్రాఫిక్ అధికారులను కోరుచున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

**ఆందోల్, జూన్ 11 (సిరి న్యూస్) :** ఆందోల్ మండలంలోని సాయిబాన్ పెట గ్రామంలో బుధవారం నాడు ఇందిరా ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సాయిబన్ పేట గ్రామంలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లుకు మాజీ సర్పంచ్ గొల్ల మల్లేశ్ యాదవ్ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కొండి మొగులయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెల్ల పోచయ్య, బండల నాగరాజు, మల్లేశ్ , జెల్ల సాయిలు, సమ్మని అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేతకి పాలక మండలి సభ్యునికి సన్మానం

**ఝరాసంగం, జూన్ 11 (సిరి న్యూస్) :** దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం నూతన పాలక మండలి సభ్యుడు కే.మల్లయ్య స్వామికి యువ నాయకులు సి.హెచ్ దత్తు ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. బక్కప్ప,క్యముల్ హక్, కుర్షిద్,సురేందర్,రాజు తదితరులు ఉన్నారు



# జీర్లపల్లిలో ఘనంగా ఏరువాక

**ఝరాసంగం, జూన్11 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమన్నీ రైతులు ఘనంగా నిర్వహించారు. పశువులకు రకరకాల ప్లాస్టిక్ పూలతో అలంకరించి గ్రామంలోని హనుమాన్ మందిరం చుట్టూ ఐదు ప్రదక్షిణాలు చేయిస్తారు. వర్షాకాలం ప్రారంభంలో వచ్చే ఈ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమి జరుపుకుంటారు. మృగశిర కార్తె ప్రవేశించిన అనంతరం వచ్చే పౌర్ణమి రోజున వ్యవసాయానికి ఉపయోగపడే ఎడ్లను ప్రత్యేకంగా రకరకాల ప్లాస్టిక్ పూలతో రైతులు వాటిని అలంకరించి ఏడాది పాటు దుక్కి దున్నడానికి సహకరించాలని పూజలు చేయడమే కాకుండా గ్రామంలోని హనుమాన్ మందిర్ చుట్టూ ఐదు ప్రదక్షిణాలు చేయిస్తారు. ఝరాసంగం మండల పరిధిలోని అన్ని గ్రామాలు వ్యవసాయా ఆధారిత ప్రాంతం కావడంతో ఏరువాక పౌర్ణమి వేడుకలను అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తారు.